# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 11 నవంబర్ 2022


## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టరు



పులివెందుల రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త :

పులివెందులలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టరు విజయ్ రామరాజు గురువారం పరిశీలించారు. రాణి తోపులో నిర్మిస్తున్న నగరవనంను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అలాగే గరండాల్ వంక నుండి ఉలిమెళ్ల చెరువు వరకు రూ.13కోట్లతో చేపడుతున్న పట్టణ సుందరీకరణ పనులను, రూ.37కోట్లతో చేపడుతున్న నగరవనం అభివృద్ధి పనులను, రాయలాపురం బ్రిడ్జి, తదితర నిర్మాణాలను ఆయన ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా రామాలయంలో వెయ్యి దీపోత్సవం



వీరబల్లి.నవంబర్ 10 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలం ఒదివీడు గ్రామం రామాపురంపల్లె వద్ద వెలసిన శ్రీకొదండ రామ స్వామి దేవాలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా గురువారం రోజు కోదండ రాము స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి శ్రీధర్ స్వామి ఆద్వర్యంలో వేదమంత్రాలతో అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో గుడిలో వెయ్యి దీపోత్సవ కార్యక్రమం మహిళలు భక్తులు 1000 దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లె ప్రజలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు.

# జోరుగా జిరో బంగారం దందా

## -మామూళ్ల మత్తులో పర్యవేక్షణా అధికారులు

రాయచోటి.నవంబర్ 10 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో బంగారు అంగళ్ల యజమానులు కష్టమర్లకు తెల్లకాగితాలలో బిల్లులు వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేస్తూ లక్షల రూపాయలు ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బంగారం చాటుగా చేరవేస్తూ జోరుగా జీరో బంగారం దందా చేస్తున్నారు. బంగారు వ్యాపారులు కొంత మంది సిండికేట్‌గా ఏర్పడి ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ సమయంలో మరింత ఎక్కువగా బిస్కెట్‌లు తయారు చేసే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు సమాచారం. కష్టమర్లకు సంబందిత షాపుకు సంబందించిన బిల్లు ఇవ్వకుండా తెల్లకాగితంలో రాసి మోసం చేస్తున్నట్లు కూడా పిర్యాదులు ఉన్నాయి. ఈ లెక్కన లక్షలాది రూపాయలు సెంట్రల్ ఎక్సైజ్ టాక్స్ కట్టకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లక్షల రూపాయలు ఎగకొడుతున్నారని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా జిఎస్‌టీ అధికారులు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమయిన చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరే అవకాశం ఉంది. రైళ్లలో మాటుగా రవాణా బంగారు వ్యాపారస్తులు చెన్నై నుంచి జిల్లాకు చెందిన బంగారు వ్యాపారస్తులకు చేరవేస్తున్నారు. సొంత వాహనాలలో వస్తే కష్టమ్స్ వారికి దొరికి పోతారని చాటుమాటుగా రైళ్లలో, బస్సుల్లో వస్తున్నారు. కొంతమంది బంగారు డీలర్‌లు సాదాసీదాగా లగేజ్ బ్యాగులలో తీసుకొచ్చి జ్యువెలరీ షాపులకు ఇచ్చి వెళుతున్నారు. లక్షలాది రూపాయలు బంగారాన్ని సాదాసీదాగా ఎలాంటి బిల్లులు లేకుండా వ్యాపారస్తులకు అందిస్తున్నట్లు సమాచారం. దీంతో సెంట్రల్ ఎక్సైజ్ టాక్స్‌కు నామం పెడుతున్నారు. అంతేకాకుండా 70 శాతం వరకు జ్యువెలరీ షాపులలో ఎవరయిన కష్టమర్లు కొనుగోలు చేసినప్పటికి జిఎస్‌టీ రషీదు ఇవ్వకుండా కేవలం తెల్లకాగితాలలో రాసిస్తున్నారని కష్టమర్లు పలుమార్లు జిఎస్‌టి బిల్లులు అడిగినప్పటికి ఇవ్వకుండా దాటవేసే సమాదానం చెబుతున్నారు. బంగారం సెంట్రల్ ఎక్సైజ్ పరిధిలోకి రావడంతో అధికారులు తనిఖీలు చేసిన దాఖాలలు కనబడటం లేదు. దీంతో బంగారం వ్యాపారస్తులు వ్యాపారం జీరో దందాగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. కొంత మంది బులియన్ మార్కెట్‌కు చెందిన దళారులతో సంబందాలు పెట్టుకుని బిస్కెట్‌ల రూపంలో చెన్నై, బెంగళూరు నుంచి ఇక్కడికి తీసుకొస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమయినా లక్షలాది రూపాయలు జిఎస్‌టి బిల్లులను ఎగగొడుతున్నారు. అయితే కొన్ని బడా కంపెనీలకు చెందిన జ్యువెలరీ షాపులలో మాత్రం తప్పని సరిగా కొనుగోలు చేసిన దానికి బిల్లులు ఇస్తున్నారు. ఇప్పటికైనా సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు జీరో దందా బంగారం వ్యాపారంపై నిఘా పెట్టి



కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లాలోని కష్టమర్లు కోరుతున్నారు. తరుగు పేరుతో కొన్ని బంగారు దుకాణాలలో మోసం చేస్తున్నారు. 10 గ్రాములకు 1 గ్రాము తరుగు అంటూ కష్టమర్లను తికమక పెట్టి వారి నుంచి వేలాది రూపాయలు గుంజుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొంత మంది కష్టమర్లు కూడా బంగారు దుకాణాల యజమానులతో వాగ్వాదాలుకు దిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. కొంతమంది బంగారు షాపు యజమానులు దొంగబంగారాన్ని కూడా కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దొంగలు పట్టుబడినప్పుడు బంగారు షాపు యజమానులు చూపించడం పోలీస్‌లు వారిని అరెస్ట్ చేయడం లక్షలాది రూపాయలు ముట్టచెప్పి కేసులు నుంచి బయటపడుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి.

## గ్రామాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం పక్కాగా అమలు కావాలి

### -గోపాల క్రిష్ణ ద్వివేది



రాయచోటి.నవంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న స్వచ్ఛ సంకల్పం పక్కాగా అమలు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల క్రిష్ణ ద్వివేది కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, మరియు భూరక్ష, జగనన్న స్వచ్ఛ సంకల్పం ఉపాధి హామీ ప్రభుత్వం ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. గ్రామ కంఠం భూముల రీ సర్వే జగనన్న స్వచ్ఛ సంకల్పం మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ లేబర్ మొబలైజేషన్ గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్, బల్క్‌మిల్క్ కలెక్షన్ యూనిట్, ఎఎంసియు వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ భవనాల పురోగతి పై పిఆర్ అండ్ ఆర్‌డి ప్రత్యేక కార్యదర్శి సమీక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల సంఖ్యను పెంచాలని భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని మిగిలిన పథకాలకు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. 166 గ్రామాలలో డ్రోన్ ప్లైయింగ్ 56 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందన్నారు. 37 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రోగ్రస్‌లో ఉందన్నారు. 10 గ్రామాలలో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తయిందన్నారు.

**భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు సిద్ధం కావాలి: సిసిఎల్ఎ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్**

జగనన్న భూ హక్కు - భూరక్షా పథకంలో భాగంగా రి సర్వే పూర్తయిన గ్రామాలకు సంబందించి భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు సంబందిత అధికారులు సిద్దంగా ఉన్నారని సిసిఎల్ఎ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ కలెక్టర్‌లను ఆదేశించారు. రి సర్వే పూర్తయిన గ్రామాలలో తప్పులు లేని ముసాయిదా జాబితా సిద్దం చేయాలని ఎటువంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**హౌసింగ్ లేఅవుట్‌లలో మౌళిక వసతులు కల్పించాలి: అజయ్ జైన్, ఎం.టి కృష్ణబాబు**

జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లలో అన్ని మౌళిక వసతులు కల్పించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయాల ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్, వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి క్రిష్ణబాబు కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అర్హులందరికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పేదల సొంతింటి కల నిరవేరేందుకు అధికారులందరు సమన్వయంతో పని చేసి ఇళ్లు పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా పనులు

### - లక్షల రూపాయలు నేలపాలు



ఓబులవారిపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఆర్ఆర్-3 అయ్యపురెడ్డిపల్లె గ్రామంలో ఇటీవల కాలంలో రూ.30లక్షలు పైగా నిధులతో సీసీ రోడ్లు వేశారు. అయితే అవి కనీసం 6 నెలలు కాకముందే రోడ్లన్నీ బీటలువారి నాసిరకంగా ఉండడంతో పాటు కంకర రాళ్లు బయటపడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాలు అత్యంత సుందరంగా ఉండేందుకు అటు ఏపీఎండీసీ సంస్థ నిధులు, పంచాయతీ నిదులు, ఎంపీ ఎమ్మెల్యే నిధులు, లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అవి నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో పాటు కొందరు ధనార్జనే ధ్యేయంగా ఈ రోడ్డును నాసిరకంగా వేసి సిమెంటు, కంకర తక్కువ మోతాదు వేయడంతో పనులు నాసిరకంగా ఉండి రోడ్లు బీటలు వారుతున్నాయని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా కొందరు కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు నిధులు తీసుకొని నాసిరకంగా వేశారని అవి కూడా కంకర రాళ్లు బయట పడి మళ్లీ రోడ్లు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని మంగంపేటలో ఎక్కడ చూసినా ఈపనులపై గుసగుసలు గుప్పిస్తున్నారు. అన్నీ వెరసి రోడ్డు పనులు పర్యవేక్షించి అవినీతి తగ్గించి నాణ్యత పనులు చేపట్టాల్సిన అధికారులు కూడా కాంట్రాక్టర్లకు వంత పాడడం పరిపాటిగా మారిందనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటి వరకు దాదాపు రూ.60లక్షలకు పైగా ఏపీఎండీసీ నిధులు మంగంపేటకు ఖర్చు చేసినా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు పనులు నాణ్యతగా చేపట్టాల్సిన అధికారులు పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## అటవీశాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

### కలెక్టర్ విజయ్ రామరాజు, ఎస్పీ అన్బురాజన్



కడప క్రైం, నవంబర్ 10 ప్రభాతవార్త :

పర్యావరణ సమతుల్యం లో అడవులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, వాటిని రక్షించడంలో అటవీ శాఖ అధికారుల సేవలు ఎనలేనివని కలెక్టర్ విజయ్ రామరాజు కొనియాడారు. గురువారం జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు హాజరుకాగా ఆయనతో పాటు జిల్లా ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ తుషార్ డూడి, సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ నాగార్జున రెడ్డి, స్క్వాడ్ డిఎఫ్ఓ గురు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అడవుల విస్తీర్ణంలో అధిక శాతం వైఎస్ఆర్ జిల్లా ఆక్రమిస్తుందని, ఇందులో వివిధ రకాల పక్షులు, జంతువులు జీవావాసం పొందడం ఇక్కడ ప్రత్యేకత అని తెలిపారు. అడవులను సంరక్షించుకోవడంలో అటవీ శాఖ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. అటవీ శాఖ లో పనిచేసే ఉద్యోగులకు ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని సేఫ్టీ మెజర్స్ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.అడవి వ్యవస్థపై అవగాహన కలిగి విధుల నిర్వహణలో నేటి సాంకేతికతను వినియోగించుకొని జాగ్రత్తగా, అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ....భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ అధికారులకు అమరవీరుల దినోత్సవ సందర్భంగా నివాళులర్పించడం వారి కుటుంబాలకు గౌరవం కల్పించడమేనన్నారు. అటవీ శాఖకు పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.. డిఎఫ్ఓ సందీప్ రెడ్డి మట్లాడుతూ అడవులు, వన్యప్రాణులను రక్షించండం, పర్యావరణ పరిరక్షణ కల్పించడం మనందరీ బాధ్యతన్నారు.విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన అధికారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించేందుకు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఫారెస్ట్ రేంజర్లు,ఇతర అధికారులు అడవులను, వన్యప్రాణులను రక్షించడానికి రాత్రి బగళ్లు శ్రమిస్తున్నారు. అనంతరం అమరవీరుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ఎర్ర చందనం స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన బి.అశోక్ కుమార్ (ప్రొటెక్షన్ వాచర్ )తల్లి భానుమతిని జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారులు,ఫారెస్ట్ రేంజ్ అధికారులు,బీట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలలో రాణించాలి

### -జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డి



రాయచోటి.నవంబర్ 10 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని యువత కష్టపడి కృషితో అన్ని రంగాలలో రాణించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం బలోపేతమయినప్పుడే భావిభారత నిర్మాణం జరుగుతుందని పారిశ్రామికంగా సాంకేతికంగా ఆర్థికంగా యువత ఆలోచనలు దేశాభివృద్ధికి దోహదపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశంలో శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు విద్యార్తిని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం సమాజంలో కొందరు యువకులు పెడదోవపట్టి పలు అలవాట్లకు బానిసలవుతున్నారని కాల ప్రమేణా వారు సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. అలా కాకుండా ప్రతి ఒక్కరు సమాజానికి వారి మనుగడకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. తల్లిదండ్రులకు గుర్తింపునిచ్చే విధంగా యువకులు ముందుకెళ్లాలన్నారు. యువకులు అనుకుంటే సమాజాన్ని బాగుపరిచే అవకాశం ఉందన్నారు. యువజనోత్సవాలను జయప్రదం చేసినందుకు జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగానికి కళాశాలల అద్యాపకులుకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్బంగా నిర్వహించిన వివిధ అంశాలు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్తిని విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను బహుకరించారు. వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యకలాపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్ బాష, కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్

## జిల్లా పరిషత్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

వార్త IVవ పేజీలో

## ఘోర రోడ్డు ప్రమాదం..

### - రెండు లారీలు, ఒక ఆర్టీసీ బస్సు, స్కూటరు ఢీ



కమలాపురం, నవంబరు 10, ప్రభాతవార్త:

వల్లూరు మండలం తప్పెట్ల వంతెనపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఆ వ్యక్తిని తప్పించబోయి లారీ వెంటనే ఆపడంతో వెనక వైపున వస్తున్న టట్యాంకర్ లారీని ఢీకొంది. ఆ ట్యాంకర్‌ను వెనక వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో జరిగిన ఘటనలో బస్సులో 5 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అటుగా వెళ్తున్న ఎర్రగుంట్ల ఎమ్మార్వో నాగేశ్వరరావు 108కు సమాచారం అందించి దగ్గరుండి క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించారు.

# ఇదేమి చట్టం... ఇదెలా సాధ్యం?

## రాజంపేట ఎమ్మెల్యే కుటుంబానికి తప్ప...


## రక్త సంబంధీకులందరికి ప్రభుత్వ భూముల పందేరం!!

ప్రజా జీవితంలో ఉన్నవారు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. ప్రజా ప్రాతినిథ్య చట్టం చెబుతోంది కూడా ఇదే. అందుకే ప్రజాప్రతినిధులకు నేడు సమాజంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటోంది. రాగద్వేషాలకు అతీతంగా ఉండాలి. చట్టాన్ని గౌరవించాలి. ఏ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికవుతారో ఆ నియోజకవర్గ ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలి. ప్రభుత్వం అందించే పథకాలను పేదలకు అందేలా చూడాలి. ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విషయంలో చొరవ చూపాలి. పథకాలు, అభివృద్ధి ఫలాలు దుర్వినియోగం కాకూడదు. అయితే కంచె చేను మేస్తే ఎలా? ఒక కుటుంబంలో అందులోను దారిద్ర్య రేఖకు దిగువనున్న(డిపిఎల్) వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి. అయితే ఒక్కరికే దక్కాల్సిన ఫలాలు అన్నీ తమ కుటుంబ సభ్యులకే దక్కించుకొంటే ఏమనాలి? అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదలకు అందాల్సిన భూములు సంపన్నులైనవారే ఎలా పొందుతారు? వారికి ఎవరు ఇచ్చారు? ఎలా ఇచ్చారు. అసైన్డ్ చట్టం వారికి చుట్టంగా మారిందా? లేదంటే ఇదెలా సాధ్యం. రాజంపేట నియోజకవర్గ శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి ఉమ్మడి కుటుంబంలో ఆయన కుటుంబానికి తప్ప మిగతా అందరికి ప్రభుత్వ భూములు ఎలా కేటాయించారో అంతుబట్టడం లేదు. ఈ అక్రమ వ్యవహారంపై 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి రక్త సంబంధీకులందరికి 112 ఎకరాల డికెటి భూములు కేటాయించారు. రెవెన్యూ వెబ్ ల్యాండ్(మా భూమి పోర్టల్). ఈ వివరాలన్ని కనిపిస్తున్నాయి. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాకు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు కూడ సమాచారం. కలెక్టర్‌కు ఫిర్యాదు అనంతరమే ఈ భూముల వ్యవహారం రాజంపేట నియోజకవర్గంలో చర్చణీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై 'వార్త' ప్రతినిధి రెవెన్యూశాఖ 'మీ భూమి' రికార్డుల కంప్యూటరీకరణ ప్రజా పోర్టల్ నుంచి సమాచారాన్ని సేకరించడం జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న మేడా రక్త సంబంధీకులకు అందరికి భూములు కేటాయించిన విషయం అక్షర సత్యమని తేలింది. ఒక్క నందలూరు మండలంలోనే వీరికి 112 ఎకరాల భూములు కేటాయించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఎమ్మెల్యే చిన్నాన్న మేడా విజయభాస్కర్‌రెడ్డి ప్రస్తుతం నందలూరు మండల పరిషత్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన సతీమణి మేడా పద్మజకు సర్వేనంబరు 1340/5లో 1.85 ఎకరాలు, 1311లో 1.85 ఎకరాలు, 1339-14లో 1.95 ఎకరాలు కేటాయించారు. అలాగే ఆయన కుమారుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డికి 1235/2లో 2.35 ఎకరాలు, 1237/1లో 3.71 ఎకరాలు, 1303/3లో 1.50 ఎకరాలు, 1340/4లో 1.85 ఎకరాలు కేటాయించారు. కుమార్తె విజయశ్రావణిరెడ్డికి 119/4లో 3.86 ఎకరాలు, 1316/4లో 1.50 ఎకరాలు, 1333/5లో 2.11 ఎకరాలు కేటాయించారు. ఆయన సోదరుడికి 119/7ఎ మేడా దామోదర్‌రెడ్డికి 2.50 ఎకరాలు, అలాగే మేడా పద్మనాభరెడ్డికి 119/7బిలో 2.50 ఎకరాలు కేటాయించి ఉన్నారు. ఎమ్మెల్యే సోదరుడు మేడా మధుసూదన్‌రెడ్డికి 121/6లో ఎకరా భూమి, 1279/2లో 4.68 ఎకరాలు, 1294/1లో 1.44 ఎకరాలు 1294/2లో 1.50 ఎకరాలు, 1294/3లో 1.50 ఎకరాలు, 1294/4లో 1.50 ఎకరాలు, 1294/5లో 1.50 ఎకరాలు, 1295/1లో 1.14 ఎకరాలు, 1295/2లో 32 సెంట్లు, 1296/లో 1.50 ఎకరాలు, 1297/1లో 1.20 ఎకరాలు కేటాయించి ఉన్నారు. ఎమ్మెల్యే మరో సోదరుడు మేడా రఘునాథ్‌రెడ్డికి చింతలకుంట గ్రామంలో సర్వేనంబరు 2-సిలో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి ఉన్నారు. అలాగే మరో సోదరుడు మేడా చరణ్‌కుమార్‌రెడ్డికి సర్వేనంబరు 1336/4లో 2 ఎకరాలు, 1336/5లో 2 ఎకరాలు, మేడా నాగరాజమ్మకు సర్వేనంబరు 113లో 2.57 ఎ కరాలు, మేడా నిశాంతిరెడ్డికి 1315/1లో 4 ఎకరాలు, 1333/3లో 1.70 ఎకరాలు, మేడా రాఘవేశ్వరికి 1314/1లో 1.50 ఎకరాలు, 1314/2లో 1.50 ఎకరాలు, 1315/3లో ఒక ఎకరా, 1333/1లో 1.70 ఎకరాలు, మేడా రాఘమంజరికి 1299/2లో 1.61 ఎకరాలు, మేడా రమాదేవికి 1336/1లో 2 ఎకరాలు, 1336/3లో 2 ఎకరాలు కేటాయించి ఉన్నారు. మేడా రాజశేఖర్‌రెడ్డికి 119/5లో 4.94 ఎకరాలు, మేడా లక్ష్మీదేవికి 1298లో 5.64 ఎకరాలు, 1339/4లో 1.95 ఎకరాలు కేటాయించి ఉన్నారు. అలాగే మేడా లక్షుమ్మకు 1336/2లో 2 ఎకరాలు, మేడా వెంకటశేషారెడ్డికి 1330/2లో 2 ఎకరాలు, మేడా శివపార్వతమ్మకు 89/1లో 1.50 ఎకరాలు, మేడా విజయశేఖర్ రెడ్డి 1242/2లో 2.37 ఎకరాలు, మేడా సుధాకర్‌రెడ్డికి 1272/1ఎలో 2.50 ఎకరాలు, మేడా సుబ్బరామిరెడ్డికి సర్వేనంబరు 121/5లో 3.50 ఎకరాలు, మేడా సునీల్‌కుమార్‌రెడ్డికి 1272/1బిలో 2.35 ఎకరాలు, మేడా సుబ్బారెడ్డికి

(మిగతా IIవ పేజీలో)



రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి రక్త సంబంధీకులకు కేయించిన ప్రభుత్వ భూముల వివరాలివే

## చెరువులుఫుల్-పంటలునిల్

### 3సంవత్సరాలుగా భూములుబీడు



నిండుకుండలా పాచ్చెరువు, క ంపచెట్లు, పిచ్చిమొలకలతో పంటభూములు

పెద్దమండ్యల నవంబర్ 10 ప్రభాతవార్త

గతమూడుసంవత్సరాలుగా వర్షాలుసకాలంలో పడుతున్నా చెరువులు నిండి మరువలుపోతున్నా రైతులు పంటలు పెట్టడంలో నిర్లక్ష్యం వహించడంతో భూముల్లో పిచ్చి మొక్కలు, కంపచెట్లు ఏపుగాపెరిగి భూములుపంటలకు పనిరాకుండాపోయాయి. సుమారు100 ఎకరాలకుపైగా పాచ్చెరువు రైతులకు వరిపోలాలు ఉన్నాయి. పంటలు పండించక పోవడంతో పనికిరాకుండా పోయాయి. నాటిరైతు ఏకాలంలోనైనా పంటలు పండించి కష్టానికి నష్టానికి ఓర్చుకుని చేసేవాడు, అయితే ఈ మూడు సంవత్సరాల్లో వరిపంటలు పండించేనాధుడే కరువయ్యాడు. దీంతోవడ్లగిజలకు రెక్కలు రావడం సామాన్యప్రజలు తినికొనలేని పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయి. ప్రభుత్వం ఉచితబియ్యం ఇచ్చి, ఖాతాలకు డబ్బులు వేయడం, బీమా పంట నష్టపరిహారం అందించి రైతులను సోమరి పోతుల్ని చేసిందన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో వర్షాలులేక పంటలు పండక విలిలాడిన రోజులున్నాయి. వాటినిదృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగించుకొని పంటభూములను బంజరు భూములుగా చేయకుండా సకాలంలో పంటలను వేసుకుని రైతులు సఖసంతోషాలతో ఉండాలని పజలు కోరుతున్నారు.

# ఇదేమి చట్టం... ఇదెలా సాధ్యం?

(మొదటి పేజీ తరువాయి)



119/3సిలో 2.50 ఎకరాలు, 1310/1లో 3.18 ఎకరాలు భూములు కేటాయించి ఉన్నారు. ఈ నేప థ్యంలో ఈ ప్రభుత్వ భూములు ఎలా కేటాయించారు? ఏ అసైన్‌మెంట్ కమిటి సమావేశంలో కేటాయించారు? ఒకే ఉమ్మడి కుటుంబం లేదా రక్తసంబంధికులకు కేటాయించారా? లేక గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్ చేశారా? అన్నది స్పష్టం కావాల్సి ఉంది. ఎలా కేటాయింపులు జరిగాయన్నది తేలాల్సి ఉంది. ఇకపోతే ఈ వ్యవహారంపై 'వార్త' నందలూరు తహశిల్దారు ఉదయ్‌కుమార్‌రాజును వివరణ కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తనకు తెలియదని, కలెక్టర్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని, తాను కోర్టు పనిమీద విజయవాడకు వచ్చినట్లు తెలిపారు.

## వేమన విగ్రహాన్ని వెలివేయటం దుర్మార్గం : ఎఐఎస్




**వైవీయూ, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**

యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన గేటు ముందు కూడలి ఏర్పాటు చేసి ఆ కూడలి మధ్యలో 20అడుగుల వేమనకాంస్య విగ్రహం ను ఏర్పాటు చేయాలని ఎఐఎస్ జిల్లా కార్యదర్శి వి. గంగాసురేష్, ఎఐఎస్‌జిల్లా కార్యదర్శి జివల రాజు, ఆర్‌వియస్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.జగదీష్ లు కోరారు ప్రధాన గేటు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉన్న వేమన విగ్రహాన్ని వెలివేసి ఆ స్థానంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారని తూ..తూ మంత్రంగా కొత్తగా నిర్మించిన ప్రధాన గేటు ముందు వేమన విగ్రహం అతి చిన్న విగ్రహం ఏర్పాటు చేయటం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఈ చిన్న విగ్రహం ఏర్పాటు చేయడం అత్యంత బాధాకర విషయం యోగి వేమన విశ్వవిద్యాలయ విద్యార్థులుగా జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. ప్రధాన గేటు ముందు కూడలి ఏర్పాటు చేసి ఆ కూడలి మధ్యలో పది అడుగుల దిమ్మె ఆ దిమ్మెపై 20 అడుగుల వేమనకాంస్య విగ్రహాన్ని ఇంకా పెద్ద విగ్రహాన్ని ఏర్పాటుచేసినా సంతోషిస్తాము దిమ్మె తో కాకుండా 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి యోగివేమన విశ్వవిద్యాలయం కు వేమనకు సముచిత స్థానం, గౌరవం ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శివశంకర్, కటారి శివ, ఎఐఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు శివ నాగేంద్ర, అమోస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాట్య పోటీల్లో మదనపల్లె విద్యార్థుల ప్రతిభ

**మదనపల్లె క్రైం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**



తిరుపతిలోని శ్రీకృష్ణ నటరాజాలయం వారు నిర్వ హించిన నాట్య పోటీల్లో మదనపల్లెలోని డిల్లీ పబ్లిక్ పాఠ శాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాం డెంట్స్ అమృత ప్రసాద్, శ్రీదేవిలు తెలిపారు. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న శాశ్వత, లాస్యలు తిరుపతి లోని మహతీ ఆడిటోరియంలో జరిగిన గురువారం జరిగిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు, ధ్రువపత్రాలను అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కరస్పాం డెంట్స్, ప్రిన్సిపల్ షాహీనాఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## గ్రామాల అభివృద్ధే జగన్ లక్ష్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ప్రతిగ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోపవరం పంచాయతీలోని యానాది కాలనీలో గోపవరం ఉపసర్పంచ్ రాఘవేంద్రా రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేరీల ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరిగి వార్డులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కళనెరవేర్చాలన్న సంకల్పంతో 31 లక్షల మందికి ఇంటి నిర్మాణం చేపట్టారు న్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ గద్దె మోష. మండల ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రసపుత్ర రజని ఎంపిటీసీలు ఓబయ్య, భూసం రవి, రఘునాథరెడ్డి, గౌస్, రఘు, రమణ, సాయి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, భాష, వైసీపీ నాయకులు గంజికుంట శివారెడ్డి, దేసు రామ్మోహన్ రెడ్డి గోసా మనోహర్, గోకుల సుధాకర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## భూమి పూజకు వ్యాపార వర్గాలను ఆహ్వానించిన పోరెడ్డి



**ప్రొద్దుటూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :**

పొద్దుటూరు నియోజక వర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 కోట్లతో అభివృద్ధి పనులకు గత డిసెంబర్లో శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే అందులో భాగంగా ఈనెల 15న నూతన కూర గాయాల మార్కెట్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే పనులకు వ్యాపార వర్గాలను ఆహ్వానిస్తూ వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆహ్వాన పత్రికలను అందజేశారు ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు. ప్రొద్దుటూరు చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సుమారు 3000 కోట్ల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం పేరుతో నిధులు మంజూరు చేశారన్నారు. అలాంటి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాల్సి బాధ్యత మనపై ఉందన్నారు కావున పట్టణ వ్యాపార వర్గాలు భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాయలసీమ మహిళ కన్వీనర్‌గా శారద రెడ్డి

**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**



సేవా కార్యక్రమాల ద్వారా సుపరిచితురాలైన వైసిపి నాయకురాలు, మదనపల్లె మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యురాలుగా వున్న బుసిరెడ్డి శారద రెడ్డి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ మహిళ కన్వీనర్‌గా నియమించబడ్డారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు వై. సురేంద్ర రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. వెంకటరమణ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ వైసిపి నాయకురాలుగా గుర్తింపు పొంది, మదనపల్లె మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా నియమించబడిన శారద రెడ్డి ప్రజలకు సేవ చేయడంలో తనదైన గుర్తింపు పొందారు. శారద రెడ్డి సేవలను గుర్తించిన రెడ్డి కమ్యూనిటీ డెవెలెప్మెంటు సొసైటీ వారు రాయలసీమ మహిళ కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా శారదరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నవాజ్ బాషా, ఎంపి మిధున్ రెడ్డి సహకారంతో మదనపల్లె మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యురాలిగా ఎన్నుకోవడం జరిగిందన న్నారు. వారు సూచించిన బాటలో నడుస్తూ ప్రజా సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. కమ్యూనిటీ డెవెలెప్మెంటు సొసైటీ వారు రాయలసీమ మహిళ కన్వీనర్‌గా నియమించిన సురేంద్ర రెడ్డి, వెంకటరమణ రెడ్డి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సొసైటీలో చురుకుగా పని చేసి రెడ్ల ఐక్యత కోసం పని చేస్తానని ప్రకటించారు.

## నాలుగేళ్లైనా గతుకుల రోడ్లు పూడ్చరా

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు



**ప్రొద్దుటూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైసిపి గద్దె నెక్కి నాలుగేళ్లైన పట్టణాల్లోనూ, గ్రామా లకు వెళ్ళే దారుల్లో గతుకుల రోడ్లు పూడచడానికి నిధుల్లేవా అని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు ప్రశ్నించారు. గురువారం ఏఐటియుసి అనుబంధ ఏపీ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు వై.హరి ఆధ్వర్యంలో స్థానిక ఆటో డ్రైవర్ల ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పి.సు బ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో మొబైల్ రంగంలో పనిచేసే కార్మికు లు, డ్రైవర్లు లక్షలాది మంది దిక్కుమొక్కు లేక విలవిల్లాడుతున్నారన్నారు. రాష్ట్ర, జాతీయ సంపద పెంపులో కీలకమైన డ్రైవర్ల సంక్షేమం కోసం వీరు సృష్టించిన సం పదలో వీరి వాట ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షు డు ధనిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ రోడ్లు వెడల్పు చేయాల్సిన చోట అధికారులు రోడ్లు వెడల్పు చేయకపోవడంతో ఆస్పత్రుల వద్ద రోగులను దింపేప్పుడు పోలీసు లు ఫోటోలు తీసి ట్రాఫిక్ ఇబ్బందంటు రుసుములు చెల్లించమంటున్నారని, ఇదే అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఈ చలానాలు ఎందుకు వేయరని ప్రశ్నించారు. తక్షణం ఆటో రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే శంకరగరి మాన్యాలు పట్టక తప్పదని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ నజీ ర్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ పట్టణ ఉపాధ్యక్షుడు మచ్చా శ్రీను, బాబు, వెంకట సుబ్బయ్య, గౌస్, ఖాదర్ బాషా, శివ, సహాయ కార్యదర్శులు హరి, నాయక్, రాజేష్, మహబూబ్ బాషా, కరీం, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐద్వా పట్టణ మహాసభ

### నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సాహిన, లక్ష్మీదేవి

**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**



ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) మదనపల్లె పట్టణ మహాసభ ఘనంగా జరిగింది. గురువారం స్థానిక విజయనగర్ కాలనీ నందు ఐద్వా పట్టణ మొదటి మహాసభ సాహిన అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐద్వా జెండాను ఆవిష్కరించి అమరులైన మహిళా నాయకులకు నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఐద్వా జిల్లా నాయకురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా మోడీ ప్రభుత్వం ఆజాద్‌కి అమృత మహోత్సవం పేరుతో కార్యక్రమాలు చేపట్టారు కానీ నేడు మహిళలపై దేశంలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. నేడు మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి సందులో బార్లను ఏర్పాటు చేశారే తప్ప మహిళల కాలకృత్యాలు తీర్చుకొనేందుకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో దిశ చట్టం తీసుకొచ్చిన మహిళలపై అఘాయిత్యాలు నియంత్రించరా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్మ కమిషన్ నివేదికను అమలు చేయలని డిమాండ్ చేశారు. మహిళల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**ఐద్వా పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవం**

ఐద్వా పట్టణ మహాసభలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాహిన, ఉపాధ్యక్షులుగా రెడ్డిరాణి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా నసీమా, కమిటీ సభ్యులుగా ఉషారాణి, ధనలక్ష్మి, శాంతమ్మ లు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధురవాణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఆరోగ్యశ్రీ సేవలు అందించండి

### ఎమ్మెల్యే నవాజ్ భాష



**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**

అనారోగ్యాలకు గురైన పేద లందరికీ సకాలంలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డమ్మ అధ్యక్షతన మండల మీట్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రూరల్ మండలాల్లో ఉన్న వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. రోగు లను ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్లు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనం తరం వివిధ శాఖలఅధికారులు ద్వారా అన్ని అంశాలను సమీక్షించారు. విద్య, హౌసింగ్, ఉద్యానవన, వ్యవసాయ, సహకార కోపరేటివ్ తదితర శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రభుత్వ పథకాల వేగవంతానికి అధికారులు చొరవ చూపాలని కోరారు. జడ్పిటిసి ఉదయ్ కుమార్, ఎంపీడీవో, వైస్ ఎంపీపీలు, సర్పంచులు ఆనందపార్థసారథి,దండు కరుణాకర్ రెడ్డి,శరత్ రెడ్డి, బోర్వెల్ మహేష్, వివిధ శాఖల అధికారులు ఎంపిటీసీలు, సింగిల్ విండోఅధ్యక్షులు దండు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు పాఠశాలకు రూ.20 వేలు విరాళం

**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**

మదనపల్లె మండలం, కోళ్ళబైలు పంచాయితీ, అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల, వెలుగు వృద్ధాశ్రమమునకు బెంగుళూరు లోని కామస్కోప్ / అగ్రీస్ గ్రూప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు ఐటీ బిజినెస్ అనలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. శ్రావణి రూ. 20వేలు విరాళం అందజేశారు. ఆర్. శ్రావణి తల్లితో కలిసి గురువారం వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమమును సందర్శించారు. ఇక్కడ ఉన్న దివ్యాంగులను ఎంతో ప్రేమతో పలకరించి ఆమె చాల సంతోషించారు. దివ్యాంగులు,వృద్దులకు ఆశ్రయం కల్పించి, వారికోసం నిరంతరం శ్రమిస్తున్న వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డిను అభినందించారు. ఇలాంటి దివ్యాంగులకు, వృద్దులకు నావంతు సహాయం ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్శనలో భాగంగా తన తల్లితో కలిసి తనవంతు సహాయంగావెలుగు సంస్థకు రూ. 20000ను విరాళంగా అందజేశారు. వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి కామస్కోప్, అగ్రీస్ గ్రూప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు ఐటీ బిజినెస్ అనలిస్ట్ గావిధులు నిర్వహిస్తున్న ఆర్. శ్రావణికు మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామస్కోప్ / అగ్రీస్ గ్రూప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు ఐటీ బిజినెస్ అనలిస్ట్ గావిధులు నిర్వహిస్తున్న ఆర్. శ్రావణి, వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## వైవియుకు నూతన బస్సును ప్రారంభించిన ఏపీజీబీ చైర్మన్



**వైవీయూ, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**

యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులకు సౌకర్యార్థంగా నూతన బస్సును ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సమకూర్చింది. కడప ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ , జనరల్ మేనేజర్ బి.ఎస్. అనంత పద్మనాభరావు, రీజనల్ మేనేజర్ పి శ్రీదేవి లు యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య మునగలు సూర్య కళావతి, కుల సచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్ స్వాగతం పలికారు. ప్రధాన ద్వారం వద్ద ఉన్న వేమన విగ్రహానికి అతిధులు పూలమాలలు వేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రూ.22 లక్షల నిధులతో కొనుగోలు చేసిన నూతన బస్సును చైర్మన్ రాకేష్ కశ్యప్, ఆచార్య మునగల సూర్య కళావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వై వి యు పాలకమండలి సభ్యులు సుబ్బారెడ్డి, హరి నారాయణ, బోధన బోధనేతర సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**పెద్దతిప్పసముద్రం, నవంబర్ 10 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పిటిఎం మండలానికి చెందిన బూర్లపల్లి గ్రామం వద్ద గురువారం సాయంత్రం నరసింహులు. శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కర్ణాటక నుంచి హై వాట్స్ మద్యం ప్యాకెట్లను అక్రమంగా ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న క్రమంలో ఎస్ ఈ.బి.ఎస్.ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొనమని కర్ణాటక మద్యం విలువ 25000 ఉంటుందని మదనపల్లి సబ్ జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## 13న రెడ్ల కార్తీక వనభోజన మహోత్సవం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త :**

ఈనెల13వ తేదీన రెడ్ల కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు రెడ్ల వనభోజన సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒంటెద్దు సుధాకర్ రెడ్డి, వై మల్లికార్జునరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా ఆత్మీయ రెడ్డి బంధువులందరి సహకారంతో రెడ్ల కార్తీక వనభోజన సేవా సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో రెడ్ల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని, అదే పద్ధతిలో ఈ సంవత్సరం కూడా అనగా రెడ్ల కార్తీక భోజన మహోత్సవం ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మైలవరం జలాశయం ఒడ్డున ఉన్న శ్రీ శ్రీ శ్రీ గురప్ప స్వామి సన్నిధి యందు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున ఆదివారం 13న రెడ్డి బంధువులందరూ రెడ్ల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ప్రొద్దుటూరులోని జమ్మలమడుగు రోడ్డులో గల మార్కెట్ యార్డ్ నుండి ఉదయం ఏడు గంటల నుండి ఐదు బస్సులు బయలుదేరుతాయని పేర్కొన్నారు. థర్మల్ కేంద్రం నుండి ఒక బస్సు జమ్మ

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కొండాపురం, నవంబరు 10, ప్రభాతవార్త :**

ఆటో, మోటారు వాహన డ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ అనుబంధ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కొండాపురంలోని నూతన బైపాస్‌లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రాలలో రోడ్లను బాగు చేయాలని, ఆటో, మోటారు వాహనాలపై భారీగా పెంచిన ఈచలానాల జీవోను రద్దు చేయాలని, పెంచిన పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పలు డిమాండ్ల సాధన కోసం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వై.వి.సుదర్శన్‌రెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షురాలు తారాదేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, బాబు సుధాకర్, సురేష్, రఫీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై పునసమీక్షించాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి రాజగోపాల్



**అట్లూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి రాజగోపాల్ ఖండించారు అగ్రవర్ణ కులాలవారు 15% ఉన్నప్పటికీ 85% పదవులు అనుభవిస్తున్నారని అటువంటి వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అవసరమా అన్నారు అగ్రవర్ణ కులాల పేదలకు ఆర్థికపరమైన పథకాలు పెట్టి అభివృద్ధి చేయాలే తప్ప రిజర్వేషన్లు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు రిజర్వేషన్లు అనేవి పేదరిక నిర్మూలన పథకం కాదని ఆర్థిక అభివృద్ధి పథకం అంతకన్నా కాదని ఆయన అన్నారు జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌతం బోయిన కృష్ణమూర్తి మాట్లాడుతూ ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు విబన్న వ్యాఖ్యలతో కూడి ఉన్నాయన్నారు. రిజర్వేషన్ పంచాంగ సూత్రాలకే విరుద్ధంగా ఉన్నాయన్నారు బీసీ జాతీయ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీర్పుపై అసంతృప్తిని వెల్లబుచ్చారని తీర్పుపై ఫుల్ బెంచ్ విచారణ చేయాలని ఆయన కోరారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచం వీరయ్య గారు రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రి వేణుగోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ నర్సింహులు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బు గుడ్డ రమణయ్య జిల్లా కన్వీనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, దివ్యాంగుల, వయోవృద్ధులకు అన్నదానం..

**కడప కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త:**



ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని వవిధాలుగా అభివృద్ధి చేస్తున్నారని సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్‌కుమార్ అన్నారు. వైసీపీ అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైసీపీ సేవాదళ్ నగర అధ్యక్షుడు ఖదీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అల్‌షిఫా మానసిక వికలాంగుల వయోవృద్ధుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. గుమ్మా యువసేన నాయకులు టీపీ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆధరణ నిరాశ్రయులకు, పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖదీర్ అహ్మద్, టీపీ సురేష్‌రెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ నేత రాజేంద్రప్రసాద్‌రెడ్డి సేవలను కొనియాడారు. అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల కోసం పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనీశ్వర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, సుమన్, ఎన్ఆర్ఐ బాబు, ఖత్తర్ అలీ, భరత్ పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ ప్రారంభించిన ఏపీజీబీ



**కడప కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ 552 శాఖలతో 10 జిల్లాల్లో తమ సేవలను అందిస్తోంది. ఆ శాఖలలో వివిధ రకాల డిపాజిట్ పథకాలు, వ్యవసాయ, ఎంఎస్ఎంఈ రుణ పథకాలు, జీవిత బీమా పథకాలతో ప్రజలకు సేవలు అందిస్తోందని ఏపీజీబీ చైర్మన్ రాకేష్ కశ్యప్ పేర్కొన్నారు. ఖాతాదారులకు మరింత చేరువవ్వడం కోసం ప్రయోజనాలతో కూడిన మరిన్ని ఉత్పత్తులను అందించడం కోసం గురువారం ఆరోగ్య బీమా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇకపై ఆరోగ్య బీమాను అతి తక్కువ ప్రీమియంతో బ్యాంక్ ఖాతాదారులకు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కేర్ ఆరోగ్య బీమా సంస్థ పాలసీ బుక్లెట్‌ని బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, రీజనల్ మేనేజర్లు, వివిధ డిపార్ట్‌మెంట్ల చీఫ్ మేనేజర్లు, కేర్ ఆరోగ్య బీమా సంస్థ యొక్క కంట్రి హెడ్ అతుల్ సభర్వాల్, చానల్ హెడ్ టెర్రిటరీ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు భాషా సాహిత్యాల కోసం జీవితం వెచ్చించిన తెలుగు సూర్యుడు సి.పి. బ్రౌన్

### ఆచార్య మునగల సూర్యకళావతి

**వైవీయూ, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**






తెలుగు భాషా సాహిత్యాల కోసం తన జీవితం వెచ్చించిన 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ అని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మునగల సూర్యకళావతి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో గురువారం ఉదయం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 224వ జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరూ కలసి ముందుగా పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని సి.పి.బ్రౌన్, డా.. జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సి.కె.సంపత్ కుమార్ విగ్రహాలకు, సమావేశమందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. 'వై.ఎస్.ఆర్.కడప జిల్లా చరిత్ర' పుస్తకాన్ని ఆచార్య మునగల సూర్యకళావతి, అతిథులు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునగల సూర్యకళావతి మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ ఉద్యోగరీత్యా మొట్టమొదట అడుగుపెట్టిన స్థలం కడప కావడం విశేషమని, ఆయన కడప జిల్లా కలెక్టరుకు సహాయకులుగా పనిచేస్తున్నప్పుడే తెలుగు భాషపై పట్టు సంపాదించారని అన్నారు. ఆయన రెండవ పర్యాయం ఉద్యోగరీత్యా మళ్ళీ కడపకు వచ్చినప్పుడు 15 ఎకరాల తోటను, బంగళాను కొని, సుమారు 15 మంది పండితులను పోషించి కడప గడపలోనే ఆయన సాహిత్య యజ్ఞాన్ని నిర్వహించారని అన్నారు. బ్రౌన్ జయంతి సందర్భంగా 'వై.ఎస్.ఆర్.కడప జిల్లా చరిత్ర' పుస్తకాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయం, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం తరపున ముద్రించి నేడు ఆవిష్కరించుకోవడం హర్షణీయమని అన్నారు. సభాధ్యక్షులు, యోగివేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువాళ్ళకు ప్రీతిపాత్రమైన భారత భాగవతాది పురాణ గ్రంథాలను, ప్రబంధ సాహిత్యానికే వన్నె తెచ్చిన మనుచరిత్ర, వసుచరిత్ర వంటి ప్రబంధాలను పండితులతో పరిష్కరింపజేసి, మొట్టమొదట అచ్చువేయించిన కీర్తి బ్రౌనుదేనని అన్నారు. బ్రౌన్ పని చేసిన గుంటూరు, మచిలీపట్నం, చిత్తూరు వంటి ప్రాంతాల్లో ఆయన విగ్రహాలను నెలకొల్పి గౌరవించాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందని అన్నారు. బ్రౌన్ లేఖలు కేవలం ఉత్తరాలు కావని, వాటిల్లో సమకాలీన చరిత్ర, సంస్కృతి నిక్షిప్తమై ఉందని అన్నారు. మరో గౌరవ అతిథి, యోవేవి ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ తొలి ముద్రణకర్త, అనువాదకుడు, విమర్శకుడు అని అన్నారు. తెలుగులో బైబిల్‌ను తొలిసారిగా అనువదించిన ఘనత బ్రౌన్‌దే అని అన్నారు. మరో గౌరవ అతిథి, పుట్టపర్తి సాహిత్య పీఠం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్రౌన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసుకొని, ఆయనపై విద్యార్థుల్లో అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను, పుస్తకానికి అక్షర విన్యాసం చేసిన కొండూరు జనార్ధన రాజును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా? మూల మల్లికార్జున రెడ్డి సభా సమన్వయం చేశారు. కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యాపకులు డా? రమాదేవి, డా? పార్వతి, శ్రీహరి డిగ్రీకళాశాల విద్యార్థులు, బాలవికాస్ పాఠశాల విద్యార్థులు, పలువురు సాహితీవేత్తలు, పరిశోధన కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల తనిఖీ

**దువ్వూరు, నవంబరు 10, ప్రభాతవార్త:**

మండలంలోని గుడిపాడు, చల్లబసాయిపల్లె, చిన్నసింగనపల్లె, దువ్వూరు ఆర్‌బీకేలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రైతు భరోసా కేంద్రాల్లో అమలు చేసే పథకాల గురించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. రసాయనిక ఎరువులు రైతులకు అవసరమైతే వాటిని తెప్పించే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న నిల్వలను రైతులకు త్వరగా అమ్మాలని పేర్కొన్నారు. రసాయనిక ఎరువులకు సంబంధించి 2 రకాల ఎరువులు ధరలు తగ్గాయని, వాటిని అమలు చేసే విధంగా ఎరువుల దుకాణాదారులకు తెలపాలన్నారు. ఇప్పటికే రసాయనిక ఎరువులు తగ్గినట్లు కంపెనీలు ప్రకటించాయని ఆ ఉత్తర్వుల మేరకు ప్రైవేటు డీలర్లు ఎరువులు విక్రయించాలన్నారు. ఆయన వెంట వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా రాజంపేట మార్కెట్‌కమిటి పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**రైతులకు సేవ చేసేందుకు కృషి చేస్తా : పోలి వెంకటసుబ్బారెడ్డి**

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త :**



రాజంపేట మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం గురువారం నిరాఢంబరంగా గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. మార్కెట్‌కమిటి ఛైర్మన్‌గా పోలి రామసుబ్బమ్మ, వైస్ ఛైర్మన్‌గా పోలి వెంకటసుబ్బారెడ్డి, డైరెక్టర్‌లుగా కొంగాని రఘురామయ్య, పాపినేని వేణుగోపాల్‌రెడ్డి, మేడా బుజ్జమ్మ, కత్తి నరసింహులు, గడిమోలు మునెమ్మ, పిండిబోయిన లక్ష్మీదేవి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పోలి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా ఎంపి పివి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సలహాలు, సూచనలతో రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. మార్కెట్‌కమిటి అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.

# రాష్ట్రంలో రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**




రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, గుంతలతో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఎఐటియుసి ఆటోవర్కర్స్ నేతలు పేర్కొన్నారు. గురువారం మోటారు వెహికల్ చట్టంలో జారీ అయిన 21వ జిఒను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాతబస్టాండులో ఆటో డ్రైవర్‌లు నిరసన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులపై భారీ జరిమానాలు విధించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 21 తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్, ఆటోవర్కర్స్ నేతలు నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి, బ్రహ్మయ్య, వెంకటేశ్, బాలక్రిష్ణ, సుబ్బరాయుడు, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

# డబల్ రోడ్డు కోసం జనసేన పాదయాత్ర

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నుండి చిట్వేలికి డబల్ రోడ్డు కోసం రైల్వేకోడూరు జనసేన నాయకులు గురువారం జనసేనపార్టీ కార్యాలయం నుండి పాదయాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమానికి తిరుపతికి చెందిన పసుపులేటి హరిప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని జనసేన కార్యకర్తలు, అభిమానులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. నినాదాలు చేస్తూ డబల్‌రోడ్డు కావాలంటూ పాదయాత్రను చిట్వేలికి కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పి.నాగేంద్ర, మణి, దినకర్‌బాబుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలు కల్పిస్తా... ఆదరించండి

**ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి**

**కురబలకోట, నవంబరు 9 ప్రభాతవార్తః**



గ్రామాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని తంభళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్య క్రమాన్ని మండలంలోని వినాయక చేనేత నగర్ చింతమాకులపల్లె, నందిరెడ్డి గారిపల్లె గ్రామాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచారని తెలిపారు. ప్రతి కుటుంబం లబ్ది పొందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన పేదలు ఎవరైనా ఉంటే సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగుకాలువలు, సీసీ రోడ్లు,ట్రాన్సు ఫార్మర్లు ఏర్పాటుచేయాలని పక్కా గహాలు మంజూరు చేయాలని వినాయక చేనేత నగర్ వాసులు ఎమ్మెల్యే దష్టికి తెచ్చారు. ఆయన అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాల్సి న బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దస్తగిరి సాబ్, ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్ రెడ్డి తెట్టి సర్పంచి మనోహర్ రెడ్డి, క లసాని వారి సర్పంచి ఆర్‌కె. కష్ణారెడ్డి, మట్లివావారిపల్లె సర్పంచి సోమిరెడ్డి, అధికారులు ఎంపీడీఓ దిలిప్ కుమార్, తహశీల్దారు భీమేశ్వరరావు, ఏపీఓ వెంకటేష్, రామలింగారెడ్డి, గ్రామ సెక్రటరీలు నవాజ్, సఫియా, వీఆర్వోలు హేమాంబర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం నీరజ, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేఓఆర్ఎమ్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**కడప, నవంబరు 10 ప్రభాతవార్తః**



ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం లో కొత్తగా చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ జరిగే ఫ్రేషర్స్ డే వేడుకలు కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా జరిగాయి. కొత్తగా చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్ విధ్యార్థులు ఆట పాట లతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ సినిమా పాటలను పాడి మరియు వాటికి స్టెప్పులు వేసి కార్యక్రమం ఆద్యంతం రక్తి కట్టించారు. మొదటి సంవత్సరం విద్యార్థులను కళాశాల సెక్రెటరీ లిఖిత రెడ్డి, ప్రిన్సిపాల్, సీనియర్ విధ్యార్థులు, ఉపాధ్యాయులు ఆహ్వానించారు.

# నేడే డయల్ యువర్ డీఎం

**పీలేరు, నవంబరు 9 ప్రభాతవార్తః**



ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం బండ్లకుమార్ తెలిపారు. గురువారం ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 గంటలకు డీఎం కార్యాక్రమంలో ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న డయల్ యువర్ డీఎం కార్యకమ్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సీపీ బ్రౌన్ కృషి అందరికీ ఆదర్శం

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



తెలుగు సారస్వతరంగంలోని సీపీ బ్రౌన్ చేసిన కృషికి తెలుగు జాతి రుణ పడి ఉందని ఆయన కీషి అజరామరమని, అందరికీ ఆదర్శమని ప్రముఖ రచయిత, తెలుగు భాషోపాధ్యాయుడు డీకే చదువులబాబు అభిప్రాయపడ్డారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఈనెల 10వ తేదీ గురువారం సీపీ బ్రౌన్ జయంతి నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చదువుల బాబు మాట్లాడుతూ తేనె పలుకుల తేట తెలుగును అభిమానించి మూడు వేలకు పైఆ వేమన పద్యాలను సేకరించి, ముద్రించి శాశ్వతత్వాన్ని కల్పించడమే కాకుండా మనుచరిత్ర, మనుచరిత్ర కళాపూర్ణోదయం, వైజయంతి విలాసం, పోతన భాగవతం, తారాశశాకం తదితర గ్రంథాలయాలకు సామాన్యులకు కూడా అర్థమయ్యేలా వ్యాఖ్యానాలు వ్రాయించిన మహనీయుడని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు హిమజాత మాట్లాడుతూ సీపీ బ్రౌన్ సంఘంలోని సతీసహగమనం బాల్య వివాహాలు వంటి రుగ్మతలను అడ్డుకున్న సంఘ సంస్కర్తని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిమజాత, డీకే చదువుల బాబు, గుర్రప్ప, ఒంటేరు రమాదేవి, కృష్ణ మాధవీలత, పద్మావతి, శాంతకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్యసేవలు అందించండి

**పీలేరు, నవంబరు 9 ప్రభాతవార్తః**



గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర విద్యుత్ , అటవీ పర్యావరణ భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిరుపతి రోడ్డు మార్గంలో ఎంపీటీసీ అమరనాథరెడ్డి నూతన కాంప్లెక్సును , ఎమ్ఎస్ఆర్ రెస్టారెంటు, శశిఆర్థోపెడిక్ ఆసుపత్రిని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం లాభార్జనే ధ్యేయంగా కాకుండా తమ వంతు కూడా పేదలకు అత్యాధున వైద్యసేవలను ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యకమ్రంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ ఏటీ రత్నశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీ ఎన్‌వి.చలపతి, డాక్టర్ శశిభూషన్‌రెడ్డి, వైద్యులు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎఫ్‌పీఓలకు 48 కలెక్షన్ సెంటర్లు మంజూరు

**పీలేరు, నవంబరు 9ప్రభాతవార్తః**



జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా ఫార్మర్స్ ప్రొడ్యూజర్ ఆర్గనైజేషన్ రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు జిల్లాలో 78 కలెక్షన్ సెంటర్‌లకు గాను 48 మంజూరు అయ్యాయని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. గురువారం మండలంలోని తలపుల సెంటర్‌కు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్కొక్కటి యూనిట్ ధర రూ.15లక్షలు అందులో రూ.11.25లక్షలు సబ్సిడీ పోగా రూ.3.75లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. కలెక్షన్ సెంటర్ నిర్మించుకుని అందులో రైతులు తాము పండించిన పంటలు పండ్లు, కూరగాయలు మామిడి కాయలు స్టోరేజ్ చేసుకుని గ్రేడింగ్ చేసి మార్కెట్ డిమాండు బట్టి సరఫరా చేసుకోవచ్చునన్నారు. గ్రేడింగ్ చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసుకోవచ్చన్నారు. అలాగే ఉద్యానవన శాఖ ద్వారా రైతులకేఒ సీతలగిడ్డంగులు జిల్లాలో 31 మంజూరు అయ్యాయని ఒక యూనిట్ ధర రూ.12.50లక్షలు అవుతుందని అందులో కూడా రైతు సంఘాలకు 75 శాతం రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈగిడ్డంగిలో 10టన్నుల సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు. రైతు సంఘాలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈఅవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఓ సుకుమార్‌రెడ్డి, అన్నమయ్య రైతు సహకార సంఘం అధ్యక్షులు జయబ్బనాయుడు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘ సభ్యులకు జీవనోపాధి మెరుగుపర్చాలి

**కేవి.పల్లె, నవంబరు 10 ప్రభాతవార్తః**



జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ సౌజన్యంతో ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల, అభివద్ధి పథకం అమలులో భాగంగా గురువారం మండలంలోని గర్నిమిట్ట రైతు భరోసా కేంద్రంలో రైతు ఆసక్తి సంఘాలు మరియు గ్రామ సమైక్య సంఘాలను ఏర్పాటు మరియు బోలేపతం అమ్మగారి చెరువు మరియు ఎడ్ల చెరువు ఆయుకట్లు దారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయాధికారిణి శ్రావణి మాట్లాడుతూ కేవి.పల్లె మండలంలోని గర్నిమిట్టలో ఉండే అమ్మగాని చెరువు, రెడ్లచెరువు కింద ఉండే రైతులు అభివద్ధి కార్యక్రమాలు, గ్రామ సమైక్య సంఘాలు బలోపేతం, అభివద్ధి కార్యక్రమాలు గురించి ప్రాజెక్టులో భాగంగా రైతు ఆసక్తి ,గ్రామ సమైక్య సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ప్రాజెక్టు ఏడీఏ మాట్లాడుతూ జైకా సౌజన్యంతో ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల, జీవనోపాధి అభివద్ధి పథకం అమలులో 31 చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టు పరిధిలో సంఘాలు ఏర్పాటుచేయడం మార్కెట్ అవకాశాలు మెరుగుపరచడం ద్వారా ఆయకట్టుదారుల ఉత్పత్తి ఆదాయాన్ని పెండం, ప్రాజెక్టులలోని గ్రామ సమాఖ్య సంఘాలను ఏర్పాటు చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో రైతు సంఘాలలోని ఆయాకట్టు దారులను ప్రధాన లబ్దిదారులుగా గుర్తించి వారిని భాగస్వామ్య పద్ధతిలో వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు. చెరువుల కింద పంటల ఉత్పత్తి పెంపొందించడం మార్కెటింగ్ సదుపాయాలను బలోపేతం చేయడం, ఆధునికమైన సౌకర్యవంతమైన మార్కెట్ సౌకర్యాల కల్పన ద్వారా వ్యవసాయం పై ఆధారపడిన కుటుంబాల ఆదాయం పెంచడం జరుగుతందన్నారు. ఈకార్యక్రమంలో ఆయుకట్లు దారులు, గ్రామ పెద్దలు, రీసోర్సు పర్సన్లు, సుధాకర్‌రెడ్డి, బాలాజీనాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని దానాలల్లో అన్నదానం మిన్న

**–తెలుగుదేశం నాయకుడు శ్రీధర్ రెడ్డి**

**వీరబల్లి.నవంబర్ 10 ప్రభాతవార్త**



అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని స్థానిక తెలుగుదేశం నాయకుడు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం షిర్డిసాయి మందిరంలో దాత వంగిమల్ల బాబు రాజేంద్రప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదానం చేయడం చాలా సంతోషకరమన్నారు. విఆర్‌డిఎస్ ఛైర్మన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ వంగిమల్ల లక్ష్మిరెడ్డి, వంగిమళ్ల రామిరెడ్డి జ్ఞాపకార్ధం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి గురువారం నిర్వహించే అన్నదానానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రామక్రిష్ణమరాజు, మల్లేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులకు సైన్స్‌తో మంచి పరిజ్ఞానం

**వాల్మీకిపురం,నవంబర్ 10 :ప్రభాతవార్త**



నేటి ప్రపంచంలో విద్యార్థులకు సైన్స్‌తో మంచి పరిజ్ఞానం లభిస్తుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాలలో నేషనల్ వర్క్ షాపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.మూడు రోజుల పాటు విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం సాగుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. నేటి ప్రపంచంలో ప్రతిఒక్కరు జీవనంకు విద్య చాలా అవసరం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు నేషనల్ వర్క్ షాపు కార్యక్రమాన్ని వాల్మీకిపురంలో కాలేజి నిర్వహించడం సంతోషదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొగ్రామ్ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ జయశంకర్,పలమనేరు, మదనపల్లి, పుంగనూరు, నగిరి ప్రిన్సిపాల్స్ వెంకటేష్ నాయక్,కృష్ణవేణి, రాజశేఖర్, వేణుగోపాల్, జెడ్‌పిటిసి సభ్యురాలు నిర్మల,స్థానిక ఉపసర్పంచ్ కేశవ రెడ్డి,కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతి

**వాల్మీకిపురం,నవంబర్ 10:ప్రభాతవార్త**



తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని గండబోయనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి విద్యార్థులు పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు మాట్లాడుతూ 1798లో ఆయన కలకత్తాలో నవంబర్ జన్మించారు.ఆయన తండ్రి మరణంతో తిరిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు.తదనంతరం 1817లో ఆగష్టు 4న ఈస్టిండియా కంపెనీలో ఉద్యోగంలో చేరారు.అక్కడ తెలుగు నేర్చుకున్నారు.1820లో కడప డిప్యూటీ కలెక్టర్ అయ్యారు.ఆనాటి నుంచి ఆంగ్లేయులకు తెలుగు బాష గురించి వివరించేవారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు మురళి,శ్రీకాంత్,కిషోర్ తదితర ఉపాద్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేపై శిక్షణ

**కేవి.పల్లె, నవంబరు 10 ప్రభాతవార్తః**



కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సామాన్యమైన వ్యాధిని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సిబ్బంది శిక్షణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చునని దీనికి జాతి, వయస్సు , లింగ భేదం లేదని, ఇది వంశ పారం పర్యం కాదని శాపం- పాపం అంతకన్నా కాదని దీనికి ఉచితంగా మందులు లభిస్తాయని తెలిపారు. ఈనెల 15వతారీకు నుంచి డిసెంబరు నెల 5 తారీకు వరకు 21 రోజులు పాటు కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఆశ కార్యకర్త మరియు సచివాలయ మేల్ వలంటీరు తమ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యుడిని పరీక్షించి కుష్టు వ్యాధి లక్షణాలు ఏమైనా గుర్తిస్తే వారిని వైద్యాధికారి వద్దకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గర్నిమిట్ట పీహెచ్‌సీలో నూతనంగా నియమించబడిన డాక్టర్ రేష్మ, భాగ్యలక్ష్మీ, రమాదేవి, కష్ణమ్మ, కష్ణయ్య, పురుషోత్తం చెన్నమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, సచివాలయ మేల్ వలంటీర్లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**డిఎస్‌పి శ్రీధర్**

**కలికిరి,నవంబర్ 10 :ప్రభాతవార్త**



నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నమయ్య జిల్లా డిఎస్‌పి శ్రీధర్ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలికిరి పోలీసు స్టేషన్‌ను డిఎస్‌పి ఆకస్మికంగా తనిఖి చేశారు.ఈ సందర్భంగా కేసులకు సంభందించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ్లలో గస్తీ పెంచాలని,అదే విధంగా ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు.పోలీసు తీరు పనితీరుపై డిఎస్‌పి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం సిఐ బిఎన్ సురేష్,కలికిరి ఎస్ఐ లోకేష్ రెడ్డి,ఏఎస్ఐ మధుసూదనాచారి,మహబూబ్‌బాష తదతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల ప్రజల సౌకర్యార్థం మొరవనీటిపై రహదారి ఏర్పాటు

**పెద్దతిప్పసముద్రం, నవంబర్ 10 ప్రభాతవార్త :**



గత మూడు నెలల క్రితం తుఫాను ప్రభావంతో భారీ వర్షం కురవడంతో పీటీఎం మండలం రాపూరి వారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన నాగన్నకోట గ్రామ సమీపంలో గల రంగసముద్రం చెరువు నీటితో నిండి మొరవపోయింది. చెరువులోని మొరవ నీరు ప్రవహిస్తుండడంతో గ్రామ ప్రజలు ఈ రోడ్డు మార్గాన వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. వైస్ ఎంపీపీ పప్పు కృష్ణవేణి రాజారెడ్డి గ్రామాల ప్రజల రహదారి సమస్యను గుర్తించి రహదారి విషయమై తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో ఆయన సహాయ సహకారాలతో రోడ్డు పనులు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. నాయకులు పప్పు రాజారెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలుగా రంగసముద్రం చెరువు నీరు రహదారిపై మొరవ నీరు పోతుండడంతో నాగన్నకోట, కృష్ణాపురం, కాయలవాండ్లపల్లి గ్రామ ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదవశాత్తు జారిపడి చిన్నచిన్న ప్రమాదాలకు గురవుతున్నారని, ఆ ప్రమాదాలు జరగకుండా ఉండాలని,గ్రామాల ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీదేవీ రామకృష్ణ, గ్రామ సచివాలయ సెక్రటరీ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిప్పుసుల్తాన్ జయంతి

**వాల్మీకిపురం,నవంబర్ 10: ప్రభాతవార్త**



భారతదేశ మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు హజరత్ టిప్పుసుల్తాన్ షహీద్ 273వ జయంతిని వాల్మీకిపురం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.స్థానిక యూత్ కమిటి సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.బాస్ రాష్ట్ర అధ్యక్షులు పిటిఎం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక జామియా పెద్ద మసీదు వద్ద టిప్పుసుల్తాన్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారితో పోరాడుతూ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా స్వతంత్రం కసోం ఒంటరి పోరాటం చేసి చరిత్రలో నిలిచిపోయారు.హిందూ ముస్లిం ఐక్యతో వుండాలన్నారు.ఎన్నో హిందూ దేవాలయాలు, మసీదులను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుంది.ఈ కార్యక్రమంలో మసీదు ముతవల్లీలు అబ్దుల్ అజీం,జావీద్ హుస్సేన్,అబ్దుల్ కరీమ్,సయ్యద్ బాష, చాను, సాదిక్ షాహీద్,రియాజ్,కలీమా,బాబు,ఫయాజ్ షబ్బీర్,మురాష,జావీద్, ఇర్ఫాన్,అషర్,అనీస్,మున్వర్,జంషీద్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు ఆహ్వానం

**పీలేరు, కలకడ, నవంబరు 10ప్రభాతవార్తః**

మండలంలో వలంటీరు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ నారాయణ తెలిపారు.మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ పాపిరెడ్డి గారిపల్లె సచివాలయం పరిధిలో ఉన్న ఎర్రకోటపల్లె నందు బీసీ మహిళకు చెందిన పోస్టు ఖాలీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు ఈనెల 11 నుంచి 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21, 22న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికైన అభ్యర్థులకు 24న శిక్షణ ఉంటుందని 25న పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.

# కుష్టువ్యాధి నివారణపై సర్వే ముమ్మరం చేయండి

**తంబళ్లపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**



మండలంలో కుష్టు వ్యాధి నివారణపై రోగుల లక్షణాలు ఉన్న వారు గుర్తించడంలో సర్వే ముమ్మరం చేయాలని వైద్య సిబ్బందిని ఎంపీహెచ్ఈవో వెంకటరమణ పిలుపునిచ్చారు. గురువారం కోసువారిపల్లె డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె ఐసీడీఎస్ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్ఓ సమితి మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందన్నారు. ఈ క్రిములు తుమ్మడం, తగ్గడం వల్ల కుష్టు వ్యాధి వ్యాప్తి చెందుతుందని వ్యాధి లక్షణాలు ఐదు నుంచి 7 సంవత్సరాలు పట్టవచ్చన్నారు. కుష్టు వవ్యాధి లక్షణాలపై వైద్య సిబ్బంది ఈనెల 15 నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు ఇంటింటి సర్వే వ్యాధిగ్రస్థులను నిర్ధారించి వారి చికిత్సకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు శ్వేతారెడ్డి, పీఎంఓఓ రెడ్డప్పరెడ్డి, ఎంపీహెచ్ఎస్ లలితమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూక్ష్మ సేద్యానికి ఊతం

- రైతులకు రాయితీపై యంత్రాల పంపిణీ
- ఆర్‌బీకేల్లో అర్హుల పేర్లు నమోదు
- బిందు, తుంపర సేద్యంపై ప్రభుత్వం వరాలజల్లు

**బి.కొత్తకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



సూక్ష్మ సేద్యాన్ని మరింత పెంచే దిశగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తోంది. చిన్న, సన్నకారు రైతులు సైతం పొలంబాట పట్టేలా రాయితీల వరాలజల్లు కురిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి రైతులు రైతు భరోసా పథకం, రాయితీ విత్తనాలు, ఎరువులు, ఆర్‌బీకేల ద్వారా సలహాలు, సూచనలు అందించిన యంత్రాంగం తాజాగా బిందు, తుంపర్ల సేద్యం విధానంలో సాగుచేసేలా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందుకు అనుగుణంగా రాయితీపై పరికరాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. తోట-బడి కార్యక్రమం ద్వారా వారంలో కొన్ని రోజులు అధికారులు నేరుగా క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశమై వారికి వివిధ రకాల పంటలు, ఉద్యానవనాల సాగు, సీజనల్ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులను చైతన్యపరుస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి వివరించారు.

## – అదనంగా మరిన్ని రాయితీలు

సూక్ష్మసేద్యం చేసే రైతులను ప్రోత్సహించేందు ఏపీ మైక్రో ఇరిగేషన్ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల్లో రైతుల పేర్లు నమోదు చేస్తున్నారని, సూక్ష్మసేద్యం వలన పైరుకు నేరుగా ఎరువులు, నీటి తడులు అందుతాయన్నారు. తద్వారా ఎరువులు వృథా కావని, దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. ముఖ్యంగా మామిడి, కొబ్బరి, చెరుకు, పత్తి, మల్బరీ, కాయగూరల సాగుకు బిందు సేద్యం అనుకూలం. వేరుశనగ, నువ్వులు, చిరుధాన్యాల సాగుకు తుంపర్ల విధానం మేలని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి స్పష్టం చేశారు.

## – కౌలు రైతులకు వర్తింపు

బిందు సేద్యానికి సంబంధించి రైతులు ఒక్కసారిగా రాయితీ పొందితే ఏడేళ్ల వరకు సబ్సిడీ పొందేందుకు అవకాశం ఉండదు. కనీసం ఏడేళ్ల కౌలుకు తీసుకునే కౌలు రైతుకే ఈ రాయితీలు లభిస్తాయి. 5 ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం రాయితీపై రూ.2లక్షల వరకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది. ఇతర కులాలు సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీపై రూ.2లక్షల విలువైన డ్రిప్ పరికరాలు అందిస్తారు. 5 ఎకరాలు దాటితే 70శాతం రాయితీపై రూ.2.80లక్షలు, 10 ఎకరాలు దాటితే భూపరిమితి చట్టానికి లోబడి రూ.4లక్షల వరకు 50శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు అందిస్తారు. ఉద్యానవనశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పరస్పర సహాయక సంఘాలు 3 మండలాలకు గాను మూడు కలెక్షన్ సెంటర్లు, 9 కోల్డ్ స్టోరేజీ సెంటర్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.

## – తుంపర సేద్యానికి

సన్న, చిన్న, మోతుబరి రైతులందరికి 50శాతం రాయితీపై స్ప్రింకర్లతో పాటు తుంపర సేద్యానికి అవసరమైన పరికరాలు అందిస్తారు. 63 ఎంఎం స్ప్రింకర్ పూర్తి ధర రూ.16,905 కాగా, రైతు రూ.8452 చెల్లిస్తే సరిపోతుంది. 75 ఎంఎం స్ప్రింకర్ ధర రూ.19,099 కాగా రైతు రూ.9550 చెల్లిస్తే సరిపోతుంది. 90 ఎంఎం స్ప్రింకర్ ధర రూ.22,667 కాగా, రైతు రూ.11,304 చెల్లిస్తే సరిపోతుంది.

## – 3014 హెక్టార్ల కోసం రిజిస్ట్రేషన్

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఏర్పాటైన అన్ని ఆర్‌బీకేలలో 2022-23కు గాను ఇప్పటివరకు 3014 హెక్టార్లలో పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆర్‌బీకేలలో రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉండడంతో రైతులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. పీటీఎం మండలంలో 1180 హెక్టార్లకు ములకలచెరువులో 1135 హెక్టార్లకు బి.కొత్తకోటలో 520, కురబలకోట మండలంలో 189 హెక్టార్లలో పరికరాల మంజూరు కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తోట-బడి కార్యక్రమం ద్వారా తాము పొలాల వద్దకు వెళ్లి వెంచిరి పరికరం ద్వారా ఎరువులు ఎలా వదులుకోవాలి.. యాసిడ్ ద్వారా పైపులను ఎలా శుభ్రం చేసుకోవాలో కూడా అవగాహన కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి ఉమాదేవీ, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ రవాణాపై చర్యలు

**దువ్వూరు, నవంబరు 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలో అక్రమ గ్రావెల్ రవాణాపై చర్యలు చేపడుతున్నట్లు మండల తహసీల్దారు రమాకుమారి తెలిపారు. మండలంలో గుడిపాడు, దువ్వూరు, కానగూడూరు ప్రాంతాల్లో అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో గురువారం నుంచి గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులను నిఘా పెట్టినట్లు తెలిపారు. జమ్మలమడుగు ఆర్డీవో ఆదేశాల మేరకు అక్రమంగా గ్రావెల్ రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం వీఆర్వోలు, వీఆర్ఏలతో నిఘా ఉంచామని, అక్రమ గ్రావెల్ రవాణాపై పోలీసు శాఖ కూడా చర్యలు తీసుకోవాలని వారికి రాతపూర్వకంగా అందజేసినట్లు తెలిపారు. ఎస్సై కూడా అక్రమ గ్రావెల్ రవాణాపై నిఘా పెట్టాలని కోరామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి గ్రావెల్ రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జిల్లా పరిషత్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

**కడప లీగల్, నవంబరు 10, ప్రభాతవార్త:**




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్. కవిత నగరంలోని జయనగర్ కాలనీలో ఉన్న యాదాల రంగమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు చట్టం 2019ని వివరించారు. ఫోక్స్ చట్టం గురించి, బ్రూన హత్యలు చట్ట రీత్యా నేరమన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలి. టోల్‌ఫ్రీ నెంబర్లైన 100, 1098పైన అవగాహన కలిగించారు. నవంబరు 7వ తేదీన జరుపుకునే ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఇందిరావతమ్మ, సుభాషిణి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం ఆర్టీసి బస్టాండు సాయినగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయంలో అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయినగర్ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, వైకాపా నేత గడికోట వెంకటసుబ్బారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ సర్వే వేగవంతం చేయండి

**-ఎంపిడివో శేఖర్ నాయక్**

**గాలివీడు.నవంబర్ 10 ప్రభాతవార్త**



ఆయుష్మాన్ భారత్ (పిఎంజెఏవై) సర్వే త్వరితగతిన వాలంటీర్ల ద్వారా సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కలసి పూర్తి చేయాలని ఎంపిడివో శేఖర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతి సచివాలయంలో పూర్తి చేయవలెను, ఇప్పటి వరకు 50 శాతం కూడా సర్వే పూర్తి అవ్వలేదని అన్నారు. కావునా అందరు వాలంటీర్లు ద్వారా వెంటనే సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయుషా ్మన్ భారత్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కు గల మద్య తేడాలు, లబ్దిదారుల ఈకేవైసి సమాచారం, యూజర్ మానువల్, సర్వే రిపోర్ట్, కొత్తగా అప్డేట్ అయిన మొబైల్ అప్లికేషన్ పూర్తి సమాచారం తెలియజేయడం జరిగిందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న సిబ్బంది వాలంటీర్లు అందరూ కలసి సర్వే పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# బార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్

**రామాపురం.నవంబర్ 10 ప్రభాతవార్త**

మండలంలోని హసనాపురంలో ఈ నెల 7వ తేదీన భార్యమీద అనుమానంతో భర్త ఖాదర్‌బాష రోకలిబండతో తలపై కొట్టి హత్యచేసిన విషయం తెలిసిందే. ఈ హత్యకు సంబందించి ఖాదర్‌బాషను గురువారం శివాలయం వద్ద లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్, ఎస్ఐ కొండారెడ్డిలు సిబ్బందితో వెళ్లి హత్యకు ఉపయోగించిన రోకలిబండను ముద్దాయిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి లక్కిరెడ్డిపల్లె కోర్టుకు హాజరుపరిచినట్లు వారు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ స్టూడెంట్ అవార్డుకు చిన్నమండెం ఉర్దూ హైస్కూల్ విద్యార్థిని ఆయేషా ఎంపిక

**చిన్నమండెం.నవంబర్ 10 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఉర్దూ హై స్కూల్ లో 10వ తరగతి చదివిన విద్యార్థిని దేశ్‌ముక్ ఆయేషా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ స్టూడెంట్ అవార్డుకు ఎంపికయిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ గురువారం ఉదయం వెల్లిడించారు. ఇందుకు సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నుంచి తమ పాఠశాలకు ఆదేశాలు అందాయన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా నవంబర్ 11న నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవం రోజున గుంటూరులో ఈ అవార్డును తమ పాఠశాల విద్యార్థిని అందుకోనున్నదని ఆమె తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి నందు ఆయేషా 541 మార్కులు సాధించిందన్నారు. జిల్లా స్థాయిలో పదవ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ స్టూడెంట్ గా దేశ్‌ముక్ ఆయేషా అవార్డు పొందడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో అవార్డు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్ఆర్ ఇంట్లో సినిమా షూటింగ్

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెలోని రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో గురువారం భరత్ ఫిలిం ఫ్యాక్టరీ, పీజే పూరికి స్వారీ జగన్నాథ్ గాడి స్టోరీ అనే సినిమా హీరో భరత్ హీరోయిన్లు ప్రీతిని త్య సారాతో గురువారం రమేష్‌కుమార్‌రెడ్డి ఇంట్లో షూటింగ్ హడావిడి ఈ షూటింగ్‌లో షేకింగ్ శేషు, అంబటి శ్రీనివాస్, బాహుబలి ప్రభాకర్, అజయ్, సమ్మెట గాంధీలు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన ఇంటి ప్రాంగణంలో సినిమా షూటింగ్ జరిగింది. నిర్మాతలు భరత్‌కుమార్ బి.భరత్‌కుమార్, డీఓపీ హాజరత్ షేక్, డైరెక్టర్ సంతోష్‌కుమార్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లు రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, మర్రిచెట్టు ప్రాంతాలు జరుగుతుందని హీరో భరత్ తెలిపారు.

# జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

**పులివెందుల రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడా ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో పులివెందులలో జరిగిన సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడలలో జిల్లా జట్టుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎస్జీఎఫ్ సెక్రెటరీ జిలాన్‌బాషా ఆదేశాల మేరకు ఎస్జీఎఫ్ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఎంపిక కమిటి సభ్యులుగా పి.రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, పీడీ సి.వి.రమణారెడ్డిలు ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అండర్-14, అండర్-17, బాలుర, బాలికల జట్ల నుండి జిల్లా జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల (సత్రం) ప్రాంగణంలో ఉన్న క్రీడామైదానంలో గురువారం ఎంపికలకు సంబంధించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను విశ్రాంత పీఈటీ కొండారెడ్డి, పీడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి, తదితరులు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ విభాగాలలో వారి ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.

# డిబిఎన్‌పల్లె ఆదర్శ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**



విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని దిగువ బసినాయుడుగారిపల్లెలో విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి రఘునాథ్‌రాజు చేతులమీదుగా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, స్వర్ణలత, సుబ్రమణ్యం, రెడ్డిగీత తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అయ్యప్ప భక్తులకు జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచేలా చూడండి : ఎమ్మెల్యేకు వినతి

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**



దశాబ్దాలుగా ముంబై - కన్యాకుమారి మధ్య తిరిగే జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటలో మరలా స్టాపింగ్ పునరుద్ధరించేలా కృషి చేయాలని అయ్యప్ప భక్తులు గురువారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మేడా భవన్‌లో గురువారం అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ తుమ్మల పెంట ప్రకాష్, గురుస్వామి సత్యనారాయణ, కమిటి సభ్యులు కె.ఆదినారాయణ, కె.దాము ఆచారి, గురుస్వామి ఐసి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు ఎమ్మెల్యేను కలిశారు. అయ్యప్ప భక్తులకు జయంతి ఎక్స్‌ప్రెస్ ఎంతో అనుకూలంగా ఉండేదన్నారు. కరోనా సమయంలో రైలు నిలిపివేశారని, ఇటీవలే పునరుద్ధరించినా రాజంపేటకు స్టాపింగ్ ఇవ్వలేదన్నారు. దీనివల్ల రాజంపేట, నందలూరు ప్రాంతాల భక్తులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయం వద్ద డిసెంబరు 27 వరకు ప్రమాదాలు జరగకుండా ఆలయానికి ఇరువైపులా ఇనుప భారికేడ్‌లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఇటీవలే ఆలయ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఓ అయ్యప్ప భక్తుడు మరణించిన విషాన్ని వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ప్రధాన రహదారిలో అయ్యప్ప ఆలయం వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# వ్యవసాయ పరికరాలపై గ్రామ సభ

**జమ్మలమడుగు, నవంబరు 10, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలోని మంగపట్నం గ్రామంలో సూక్ష్మ నీటిపారుదల నసేద్యం పథకం కింద డ్రిప్ మరియు స్ప్రింకర్లు సంబంధించి గ్రామసభ సమావేశాన్ని గ్రామ సర్పంచ్ బాబుల్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో 231 మంది రైతులు డ్రిప్ మరియు స్పింకర్లు, డ్రిప్ పరికరాలు రూ.2.18లక్షలు గరిష్టంగా అందజేస్తారని తెలిపారు. 70శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందజేస్తారని తెలిపారు. డ్రిప్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు తను ఎంపిక చేసుకున్న డీలర్లకు ఫోన్ చేసి ఎంఐఏవో ఇంజినీర్‌తో ప్రిలిమినరీ ఇన్‌స్పెక్షన్ చేయించుకొని సంబంధిత డీలర్ ద్వారా డ్రిప్ పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి రైతు డ్రిప్ మరియు స్పింకర్లు పరికరాలను ఉపయోగించుకొని నీటిని ఆదా చేసుకుంటూ పంటలను పండించుకోవాలనేసి ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రిప్ కంపెనీకి సంబంధించి ఆయా డీలర్లు మరియు ఏపీఎంఐపీ ఎంఐఏఓ ఏసునాథ్‌రెడ్డి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది రాధ మరియు గ్రామ రైతులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా పెంచండి

**కొండాపురం, నవంబరు 10, ప్రభాతవార్త :**



ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా పెంచాలని కడప ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. కొండాపురం పోలీసుస్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా పెంచి ఎలాంటి ఫ్యాక్షన్ హత్యలు కానీ, తగాదాలు కానీ జరగకుండా చూడాలని ఆయన అన్నారు. అలాగే ఫ్యాక్షన్ గ్రామాలలోని రౌడీషీటర్లను, నాయకులను పిలిపించి అప్పుడప్పుడు కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు జరగకుండా చూడాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లోకి పోలీసులు అప్పుడప్పుడు వెళ్లి పరిస్థితులు తెలుసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి పోలీసుల పనితీరు బాగుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలు పోలీసు స్టేషన్ వచ్చే వారి పట్ల స్నేహబావంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. అలాగే చిన్న చిన్న కేసులు ఉంటే సత్వరం పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో కొండాపురం సి.ఐ. సుదర్శన్ ప్రసాద్, ఎస్.ఐ. సత్యనారాయణ, తాళ్ళ ప్రొద్దుటూరు ఎస్.ఐ. రవికుమార్, ఎ.ఎస్.ఐ. ఉత్తమ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# భక్తి చైతన్య యాత్రకు సంఘీభావం

**జమ్మలమడుగు, నవంబరు 10, ప్రభాతవార్త:**



భక్తి చైతన్య యాత్రకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. గురువారం మండల పరిధిలోని చలివెందుల వద్ద సుంకులమ్మ దేవాలయం సన్నిధిలో భక్తి చైతన్య యాత్ర సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి పాల్గొని వారి యాత్ర గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో చేస్తున్న యాత్ర సభ్యులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. యాత్ర చేసే సభ్యులు నవంబరు 5వ తేదీన కర్నూలులో యాత్ర ప్రారంభమైందని దాదాపు 14 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగి చివరికి తిరుమలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తి చైతన్య యాత్ర కమిటీ సభ్యులు మాదన్న, శ్రీనివాసులు, రమణారెడ్డి, శ్రీరాములు, సుంకులమ్మ తల్లి కమిటీ సభ్యులు, భాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, చక్రపాణిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు ఘననివాళి

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో అమరులైన అటవీ అమరవీరులకు గురువారం రాజంపేటలో సోషల్ ఫారెస్ట్ విభాగం డిఎఫ్ఓ నాగమునేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. గురువారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపాన్ని పూలతో అలంకరించి ఉద్యోగులు, డిఎఫ్ఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ప్రాణాలను లెక్కచేయకుండా అటవీ సంపదను కాపాడేందుకు అమరులైన ఉద్యోగులను స్మరించుకోవడం అందరి బాధ్యత అని డిఎఫ్ఓ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరులైన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కేశవులు, పెంచలయ్య వారసులను డిఎఫ్ఓ, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భవితా కేంద్రం పిల్లలకు అన్నదానం

**రాయచోటి టౌన్.నవంబర్ 10 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం భవితా కేంద్రం పిల్లలకు కావలి సుబ్బారెడ్డి కుమార్తె ప్రియాంక పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. పుట్టిన రోజు సందర్భంగా భవితా కేంద్రంలో అంగు ఆర్భాటాలు లేకుండా జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ భవితా కేంద్రం పిల్లలకు తమ లయన్స్ క్లబ్ ద్వారా ఉపయోగపడే పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రియాంక పుట్టిన రోజు శుభాకాంక్షలు అందరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం సిబ్బంది నాగేశ్వర నాయక్, లయన్ ఉపాధ్యక్షులు హరీష్‌చంద్ర, లక్ష్మీదేవి, ప్రియాంక పాల్గొన్నారు.

# 14 నుంచి 20 వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పెండ్లిమర్రి, నవంబరు 10, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి గ్రంథాలయం నందు ఈనెల 14 నుంచి 20 వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి టి.మల్లేష్‌రెడ్డి తెలిపారు. 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి నివాళులు అరినపంచారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం, 17న రచయితల సందేశాలు, విద్యార్థులకు వివిధ పోటీలు ఎనిర్వహించడం, 18న పుస్తక ప్రదర్శన, 19న మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీమతి ఇందిరగాంధీ చిత్రపటానికి పూలమాలలో నివాళులు అర్పించుట, 20న గ్రంథాలయ వారోత్సవాలు వివిధ పోటీ పరీక్షల్లో నెగ్గిన వారికి ప్రముఖుల చేత బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

# మైనార్టీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలి

**కడప ఏడురోడ్లు, నవంబరు 10, ప్రభాతవార్త:**

దేశంలో, రాష్ట్రంలోమైనార్టీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ వైపు మరలాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్‌ఛైర్మన్ అక్రమ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడారు. దేశంలో అధికారంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బీజేపీతో సంబంధాలు కలిగి ఉన్నాయన్నారు. అందుకే బీజేపీ మైనార్టీలను అణగదొక్కాలని కుట్రలు పన్నుతుంటే తమాషా చస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మైనార్టీలు మేల్కొని కాంగ్రెస్ వైపు మరలాలని కోరారు.

# అంగన్‌వాడీ భవనానికి భూమి పూజ చేసిన మార్కెట్ ఛైర్మన్

**రామాపురం.నవంబర్ 10 ప్రభాతవార్త**



మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణాన్ని గురువారం లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటి ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి భూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో జడ్పిటిసి మాసాన వెంకటరమణ, మాజీ ఎంపిపి జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ రఘు, ఎంపిటిసి రేకం నారాయణ, ఉప సర్పంచ్ మామిళ్ల శివ, మార్కెట్‌కమిటి డైరెక్టర్ తిమ్మారెడ్డి, ఏనుగుల సుధాకర్, ఇనకల మోహన్, హసనాపురం సుబ్బయ్య, ఆతికారి వెంకటసుబ్బయ్య, ముబారక్, అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వనాధ్ పాల్గొన్నారు.

# సీఎంఎస్ఆర్ కమిటీకి మంగంపేట గ్రామస్థులు నివేదికలు సమర్పించాలి

**ఓబులవారిపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**

ఏపీఎండీసీ వారు నియమించిన కమిటీ అధికారులకు మంగంపేట, అరుంధతీవాడ తదితర గ్రామాల ప్రజలు సీఎంఎస్ఆర్ కమిటీ సంబంధించి వారి ఆధార్, భూములకు చెందిన పత్రాలు సమర్పించి వారికి రావాల్సిన పరిహారం తదితర వివరాలు తెలుసుకోవాలని అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు మంగంపేట కాపుపల్లె, గంగమ్మ గుడి వద్దకు గ్రామాలకు చెందిన ప్రజలు వారి వారి పత్రాలను తీసుకొని ఏపీఎండీసీ అధికారులను కలవాలన్నారు. కావునా గ్రామస్తులు వారికి చెందిన విద్యార్హత పత్రాలను అధికారులకు తెలిపితే అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు మరియు భూములకు, ఇళ్లకు రావాల్సిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటారని వెంకటరమణ తెలిపారు.

# 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- ఛైర్‌పర్సన్ ఎల్.ఉషారాణి**

**కడప కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త:**



ఈనెల 14 నుంచి 20 వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్.ఉషారాణి పేర్కొన్నారు. వారోత్సవాలకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అపూర్వ కల్యాణ మండపంలో నగర మేయర్ కె.సురేష్‌బాబు, జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉషారాణి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైసీపీ నాయకులు వేల్పుల రామలింగాంరెడ్డిలు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కొండాయపల్లిలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఛైర్‌పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ గ్రంథాలయాలు అందిస్తున్న సేవలతో పాటుగా నేటి తరానికి గ్రంథాలయాల ఆవశ్యకతను వివరిస్తామన్నారు. సన్నిమితం చేయడమే ధ్యేయంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. 14న ప్రముఖ నాయకులు, అధికారులతో ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవ కార్యక్రమాలు చేపడతామన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాట్లు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత వివరిస్తామన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను సన్మానాలు, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ క్రీడల పోటీలు నిర్వహించబోయినట్లు చెప్పారు. 19న దిశ చట్టంపై అవగాహన, మహిళా సాధికారికతపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. 20వ డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయపఠనం, అలాగే నూతన భవన నిర్మాణాలు, మరమ్మతులు చేస్తామన్నారు. గ్రంథాలయాలు అభివృద్ధికి తమ వంతుగా రూ.1.50లక్షలు విరాళంను సెక్రటరీకి అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్, అధికారి సురేష్, సిబ్బంది బాబ్జీ, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, వెంకటేశ్వరమ్మ, రాజకుమార్, జాషువా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశ భవిష్యత్తుకు బాగు

**కడప ఏడురోడ్లు, నవంబరు 10, ప్రభాతవార్త:**

దేశ భవిష్యత్తు బాగు పడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.జబ్బార్ ఖాన్ అన్నారు. స్థానిక మస్తాన్‌వలీ స్ట్రీట్‌లో ఉన్న తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతంగా సాగుతోందన్నారు. ప్రతి రాష్ట్రంలోనూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ 8ఏళ్ల బబీజేపీ పరిపాలనలో ప్రజలు ఎన్ని అవస్థలు పడ్డారో రాహుల్ గాంధీ జోడో యాత్రలో తెలుపుతున్నారన్నారు. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఏఆర్ అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు

**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



ఏఆర్ అదనపు ఎస్పీగా ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. 1991లో ఆర్ఎస్సైగా పోలీసు శాఖలో ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించి 32 సంవత్సరాలుగా పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. సీఎం సెక్యూరిటీ విభాగం (ఇంటలిజెన్స్)లో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై కడప ఏఆర్ అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌ను కలిసి డ్యూటీకి సంబంధించిన ఉత్తర్వులు తీసుకున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గురువారం రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఆగోనగర్ వద్ద రిమ్స్ సీఐ రామచంద్ర ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై రిమ్స్ సీఐ రామచంద్ర అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ మాట్లాడడం ప్రమాదకరమని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.